
ప్రఖ్యాతి చెందిన!
ఘటూక్ మిల్లు వారి
★ 100% పాలియెస్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, అఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాస్కో ధోవతులు
★ డ్రెస్ మెటీరియల్సు, 2×2 రూబియాలు
★ స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు
విజయ షోరూమ్
గవర్నరుపేట విజయవాడ-2

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!

పళ్ల డాక్టర్లు చెబుతున్నారు
చిగుళ్ల బాధలు, దంతక్షయం అరికట్టడానికి,
నియమానుసారంగా పళ్లను బ్రష్ చేసుకొని,
చిగుళ్లను మాలిష్ చేసుకోవాలి.
ఫోర్‌హాన్స్ డబుల్ యాక్షన్
టూత్‌బ్రష్ వాడండి
మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్
కూడా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది.




పళ్లను బ్రష్ చేసుకోవడానికి, చిగుళ్లను
మాలిష్ చేసుకోవడానికి ఫోర్‌హాన్స్ పద్ధతి
నేర్చుకోండి. "పళ్లు, చిగుళ్లను గురించి తీసుకో
వలసిన శ్రద్ధ" అనే రంగుల పుస్తకం ఉచితంగా
కావాలంటే పోస్టు ఖర్చుకోసం 25 పైసల స్టాంపు
జతపరుస్తూ ఈ చిరునామాకు వ్రాయండి: ఫోర్‌హాన్స్
డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, డిపార్టుమెంట్
నెం. B57-219, పోస్టు బేగ్ 11463, బొంబాయి 400 020.
ఏ భాషలో కావాలో వ్రాయండి.
ఫోర్‌హాన్స్ టూత్ బ్రష్‌లు
ఇంటిల్లిపాది కోసం
అడల్ట్ (మీడియం మరియు సాఫ్ట్) ★ జూనియర్ ★ బేబి
Regd. T.M: Geoffrey Manners & Co. Ltd. 219F-152 TEL

మేం మిత్రులం అయిదుగురం సెంటర్లో మంచిని కిళ్లీలు నవుల్తున్నాం. సాయంత్రం సమయం. చల్లటిగాలి మెల్లగా వీస్తూ శరీరానికి సుఖాన్నిస్తోంది. షాపింగుకని బాగా మేకప్పులు వేసి స్త్రీ, పురుష, వృద్ధాదులు బజార్ని నింపేసారు. బస్సులు, కార్లు, లారీలు, రిక్షాలు చిటీ చిటీగా వేగంగా దూసుకుపోతున్నాయి. బజారు సందడిలో మా సంభాషణల సరళి.

మిత్రుల సంభాషణ, నిత్య జీవిత సమస్యలు, రాజకీయాలు, ప్రపంచపు వింతల్ని దాటి సినిమాలలో చాలా సేపు తిరిగి తిరిగి—చివర్కి సాహిత్య చర్చలోకి నడిచింది. ఆ క్రితం వారపత్రికలో నా కథ 'ఖాళీ కుర్చీ' వచ్చింది. ఒకడు దాన్ని చీల్చి చెండాడగా, మరొకడు ఆకాశాన్కి ఎత్తేసాడు. ఆ చర్చ అలాగే సాగుతూ వుంది. నేను అంతా వింటూ చిరునవ్వు నవ్వుతూ వుండగా—చర్చ జిగటలాగా సాగుతూ వుంది. ఆవేశ కావేశాలు పెరిగాయి. అప్పుడు—

'నమస్కారం మాష్టారూ' అని ఒక అపరిచితుడు మా మధ్యకి వచ్చాడు. అతను మాసిన ప్యాంటూ, బుష్షర్టూ వేసుకున్నాడు. కాళ్ళకి అతుకుల చెప్పులు, మాసిన గడ్డమూ, కళ్ళకి జోడూ గల అతన్ని అయిదుగురమూ, మాటలు ఆపి—చూస్తూ వుండిపోయాము.

"ప్రఖ్యాత రచయిత పుండరీకాక్షుడు గారు మీకు తెలుసా సార్?" అన్నాడతను.

'ఈయనే ఆయన' అని అతనికి నన్ను చూపించాడు మా రెడ్డి.

'నమస్కారం. నా జన్మ తరించింది. నేను చిరకాలం నుండీ మీ రచనల్ని చదివి చదివి—పిచ్చెత్తిపోయి—మిమ్మల్ని చూడాలని తపించి తపించి కృశించి కృశించిపోయాను. ఇంతకాలానికి నా కలలు ఫలించాయి. నన్ను ఆశీర్వదించండి' అంటూ నా కాళ్లమీద పడబోయిన—అతన్ని పట్టుకుని ఆపి "ఇంతకు మీ పేరేమిటి? ఏం చేస్తూ వుంటారు—" అని అడిగాడు శర్మ.

"నా పేరు నారాయణ. నేను సాహిత్య జీవిని. పుస్తకాలుంటే చాలు, సర్వం మరచిపోతాను. నా జీవితమంతా పుస్తకాలే. నా ఆరాధ్య దైవాలు రచయితలే. శ్రీ పుండరీకాక్షుడిగారి కథలూ, నవలూ,



# నారాయణ్ణో!

పాలడుగు వెంకటేశ్వరరావు

కవితలూ, నాటకాలూ అన్నీ ఎన్నాళ్ళనుండో చదివి ఆశ్చర్యపోయి, మూర్ఛ వచ్చినంత పనయి, ఆయన్ని చూడాలని ఎన్నాళ్ళగానో కలలుగని, ఆరాటపడి, పిచ్చెత్తిపోవటానికి సిద్ధంగావున్న నాకు ఈరోజు వారి దర్శనం కావటం నా అదృష్టమే అనాలి. నేను ఈ దారిన దానయ్యలాగ పోతూ వుండగా శ్రీ పుండరీకాక్షుడుగారి పేరు వినపడి ఆగిపోయాను. చివరికి నా 'దైవాన్ని' పట్టుకున్నాను. మీకు థాంక్సు చెప్పాలి—' అని వినయంగా చేతులు కట్టుకున్నాడు నారాయణ.

నారాయణ చూపుతున్న అభిమానానికి నా గుండె నీరవబోగా, దాన్ని అదిమి అపటుకుని—'వీరు శర్మగారు; కవులు. ఇతను రెడ్డి; గేయ రచయిత. ఈయన శాస్త్రి; ప్రఖ్యాత విమర్శకులు. పోతే వీడు నాయుడు; నా వలిస్తు. వీళ్ళందరి రచనలూ పత్రికల్లో వస్తూ వుంటాయి' అని పరిచయం చేసాను. 'ఓహో!— ఆహా!!— అహహా!!!— అలాగా!!!!' అంటూ— నారాయణ క్రుంగిపోయి చేతులు జోడించాడు - అందరికీ, సొంతం కరిగిపోయినట్లాయి — 'అమ్మమ్మ, గురూగారూ! నా జన్మ తరించిందండి.' అన్నాడు. మిగతా అందరం జావగారి అదొక లాగ అయిపోగా —

'సరస్వతీ మూర్తులయిన మీ అందరి పరిచయం వలన నా జన్మ పునీతమయిందండి. మీ అందరూ నన్ను క్షమించి' నాతో వచ్చి కాఫీలు సేవించాలి. తప్పదు మరి. దయచేయాలి' అంటూ బలవంతం పెట్టి మమ్మల్నందర్నీ కోమల విలాస్ లోకి లాక్కుపోయాడు నారాయణ.

కడుపులో కాళీ లేకపోయినా — అతని మాటని కాదనలేక అందరం కోమల విలాస్ లోకి జొరబడి, మైసూరుపాకూ, పెసరట్లూ, కాఫీ లోపలికి తోసేసాం. బిల్లు మొత్తం పదిరూపాయలూ చెల్లించి, మరలా మా అందర్కీ కిళ్ళీలు, సిగరెట్లు సమర్పించి సంతోష పడిపోయిన నారాయణ — క్షణాల్లో మా అందర్కీ అప్తుడయిపోయాడు!

ఆ తర్వాత అతన్ని వివరాలు అడిగి — అతను ఒక కంపెనీలో గుమాస్తా అనీ - కథలు, కవితలు, నవల్సు మీదే బ్రతుకుతాడనీ — రచనలు తలంటే పడి ఛస్తాడనీ — ప్రక్క వూళ్ళో ఒక సాహితీ పీఠం వుందనీ - దానికి నారాయణ అధ్యక్షుడనీ మొదలయిన వివరాలు తెలుసుకుని సంతోషించాం. నోరూ, కాలు చేతులూ పడిపోయిన వాళ్ళమే అయ్యాం.

బాగా పొద్దుపోయేదాక అవీ ఇవీ మాట్లాడుకున్నాక మమ్మల్నందర్నీ ఇళ్ళ దగ్గర దింపి అడ్రసులు తెలుసుకుని, సెలవు పుచ్చుకుని వెళ్ళిపోయాడు నారాయణ

అది జరిగాక మూడోనాడు మా ఇంటికి వచ్చాడు నారాయణ. కూర్చోపెట్టి మర్యాద చేసాను.

"గురూగారూ! చెప్పే నమ్మరుగాని మొన్న నేను తెనాలి వెళినప్పుడు అక్కడి సాహితీ సమాఖ్య కార్యదర్శి, నా మిత్రుడుగా ఆయిన మూర్తిగారు అన్న మాటల ద్వారా తెలిసింది. ఆ వూళ్ళో సాహితీ మిత్రులందరూ మీగురించి ఎంతో [illegible]గా అనుకుంటారట,

మీ వంటి ప్రఖ్యాత రచయిత నాకు పరిచయులవటం నా అదృష్టంగా పొగిడా డతను. పిలు చూసుకుని మిమ్మల్ని ఆహ్వానించి, మీటింగు కండక్టు చెయ్యాలను కుంటున్నార్ట! తప్పకుండా అక్కడ సభ పెట్టమని చెప్పివచ్చాను" అన్నాడు.

'అలాగా!' అన్నాను సంతోషం ముప్పిరి గొనగా.

'అతను అన్నీ ఏర్పాట్లు చేసి ఉత్తరం రాస్తానన్నాడు. మీటింగు గ్రాండుగా వుండాలని మరీ మరీ చెప్పి వచ్చాను' అన్నాడు. 'థాంక్సు నారాయణగారూ! మీ అభిమానానికి కృతజ్ఞుడ్ని' అన్నాను.

'అన్నట్టు— అక్కయ్యగార్ని కూడా పిలుస్తారట. ఆమెకి పట్టుచీర పెట్టాలని వారి సంకల్పమట. మీ గొప్పతనంలో సగం వాటా ఆవిడదేనని వాళ్ల ఉద్దేశ్యం. ఏమంటారు?' అన్నాడు.

'ఏమంటాను?! మీ ఇష్టం' అన్నాను.

కాసేపు అవీ ఇవీ మాట్లాడి—

# నారాయణా!

'నాకు చిన్న సాయం చెయ్యాలి మీరు?' అన్నాడు నారాయణ.

'చెప్పండి. వీలయితే తప్పకుండా చేస్తాను' అన్నాను.

'మాకు నిన్ననే ఇంక్రిమెంటల్ ఎరియర్సు వచ్చాయి. మరో పది రోజుల్లో ఫెస్టివల్ అడ్వాన్సు వస్తుంది. అదీ ఇదీ కలిపి కొంత మొత్తం అవుతుంది. మా సాహితీ పీఠం సభ్యుల నుంచి చందాలు పోగుచేసాం. అంతా కలిపి రెండు మూడు వేలు అయితే— దాంతో మీ కథలు కొన్నిట్ని ఏరి పుస్తకంగా వేస్తామని వుద్దేశ్యం' అన్నాడు.

'ఎందుకులే నారాయణా!' అన్నాను— అతని మీద నాలో కృతజ్ఞత పొంగి పొరలగా.

'అన్నన్నా! మీరు కాదనకూడదు. మొత్తం రెండువేల కాపీలు వేస్తాము. ఆంధ్రాలో బుక్‌సెల్లర్సందరూ నాకు తెలుసు. వాళ్లంతా మీ పుస్తకాలంటే పడి చచ్చిపోతార్లే! అప్పుడే లైబ్రరీలున్నాయి. ఖర్చులన్నీ పోను అయిదారు వేలు మిగులుతాయి. అందులో మూడువేలు మీ యితర ప్రచురణలకి వాటికి పోగా— రెండు వేలు పెట్టి మీకు బెజవాడలో ఘనసన్మానం చెయ్యాలని స్తాము. నా జేబులో రూపాయుంటే నిలవదు. అందువల్ల ఈ రెండు వందలూ మీ దగ్గర దాచండి. త్వరలోనే చందాల డబ్బు మీకు తెచ్చి యిస్తాను.' అని ఆ డబ్బు నా చేతిలో కుక్కి వెళ్లి పోయాడు— నారాయణ.

ఈ నారాయణవంటి నిస్వార్థ జీవి, సాహిత్య సేవకుడు అసలు వుంటాడా అని అనుకున్నాను. ఇటువంటి సాహిత్యాభిమానుల వల్లనే మంచి సాహిత్యం వెలుగు చూడగలుగుతూ వుందని అనిపించింది. కేవలం అభిమానంతో నా గురించి ఎంత త్యాగం చేస్తున్నాడు నారాయణ! మరుసటి నెల మూడోనాడు లైబ్రరీలో కనపడ్డాడు నారాయణ. 'ఇలా రండి మాట' అని


JOIN AT ONCE! GET THE BENEFITS QUICKLY!

GOLDEN OPPORTUNITY

NO AGE LIMIT! NO COLLEGE ATTENDANCE!

VERY LOW FEE-EFFICIENT POSTAL TUITION-BEST RESULTS
RECOGNISED BY & AFFILIATED WITH I.A.E, I.B.A.M, A.I.C.A, & COM. UNIVERSITY.

1. PROFESSIONAL COURSES:
M.B.A., M.B.M. A.M.I.B.A.. ACCOUNTANCY, M.P.M, B.Ed, LLB (any degree holders are eligible.)
2. DEGREES ONE/TWO SITTINGS COURSES:
M.A., M.Com, B.A, B.Com, BSc, (Inter/P.U.C Passed are allowed.)
3. MYSORE B.A. B.Com: M.A. M.Com, & ANDHRA B.A. B.Com (No Previous School or College Study required.)
4. COMMERCIAL ONE SITTING DIPLOMA DEGREE COURSES: INTER, D.Com, B.Com, B.Com (Hons), M.Com. (S.S.L.C., SSC, H.S.C, matric. P.U.C. Inter. Kerala Compartmental S.S.L.C. Engg - Diploma passed/failed are allowed)
5. ANDHRA/M.P/BIHAR/MADRAS: H.S.C. INTER, MATRIC E.S.L.C. S.S.L.C (No Previous School Study required)
6. TECHNICAL/MEDICAL/SERVICE COMMISSION EXAMS: BOOK-KEEPING, HOMOEOPATHS, ALLOPATHS, D.Com, SERVICE COMMISSION, P.U.C and other Courses.

POPULAR & EFFICIENT EDUCATIONAL INSTITUTE IN THE WORLD!
GUARANTEE CERTIFICATE WILL BE ISSUED.
FOR FULL PARTICULARS (BOOK-LET) SEND Rs. 2/- by MONEY ORDER.

SRI MURUGAN TUTORIALS
(Estd 21-3-1952 Govt. Regd No: 3072)
H.O: RISHIVANDIAM: 606 205. TAMIL NADU
REGIONAL OFFICE: 41, ARCOT ROAD, MADRAS-24.
BRANCHES: MADRAS, CEYLON, MALAYSIA S. AFRICA, MAURITIUS, INDONESIA AND ANDAMANS.

SIVAM PROCESS

హుషారుగా ప్రక్కకి తీసుకెళ్ళి చాలాసేపు మాట్లాడాడు నారాయణ. నా పుస్తక ప్రచురణకి అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయట! బెజవాడలో ప్రింటు చేయిస్తాడట. అందువలన మర్నాడు వస్తాననీ, ఒక ఇరవై మంచి కథలు ఏరి వుంచమనీ చెప్పి, ఆ ప్రకారమే వచ్చి పట్టుకెళ్ళాడు నారాయణ. వెళ్ళగా వెళ్తూ— 'ఈ సంగతి మీకు తెలుసా? మీ పుస్తక ప్రచురణ సంగతి ఆ శర్మగారికి చెప్పాను. అప్పుడు అక్కడ రెడ్డిగారు, శాస్త్రిగారూ, నాయుడుగారూ వున్నారు. వాళ్ళేమన్నారో తెలుసా? "ఆఁ! అతని కథలు ట్రాష్. ఏమంత బావుండవు. వీరి కథల్ని పట్టుకు ప్రేలాడతారు? మావి ఒక నవలో, కవితా సంపుటో లేక విమర్శనా గ్రంథమో వేయరాదా? బాగా వుంటుంది'- అని. నేను ఒప్పుకోలేదనుకోండి."

'వాళ్ళు అంత ఘోరంగా మాట్లాడారా? మిత్ర ద్రోహమా?' అన్నాను కోపంగా పళ్ళు కొరికి.

'ఏమో. నాకేం తెలుస్తుందండీ? అన్నా, మనలో మన మాట ఈ సంగతి నేను మీకు చెప్పినట్లు వాళ్ళతో అనకండి. కడుపులో వుంచుకుంటారని అన్నాను.

# నారాయణా !

వాళ్ళ మాటలకి నాకెంతో బాధ అన్పించిందనుకోండి. ఏదేమన్నా మన పుస్తకం మాత్రం రాక ఆగదు. కాకపోతే వాళ్ళ స్వభావాల్ని వాళ్ళు బయట పెట్టుకున్నారు' అని వెళ్ళిపోయాడు నారాయణ.

ఒకనాడు మధ్యాన్నం బజార్లో కనపడి చూడనట్టు తల వంచుకుని వెళ్ళిపోయాడు శర్మ. ఆ సాయంత్రం కూరగాయల మార్కెట్ దగ్గర ఎదురైనా శత్రువుని చూసినట్టు చూసి తొలగిపోయాడు రెడ్డి. ఒకరాత్రి సినిమాహాల్లో కలిసి – కోపంగా కొట్టేటట్టు చూసాడు శాస్త్రి. క్లబ్బులో నన్నుచూసి గాండ్రించి వూశాడు నాయుడు! ఏమిటీ వీళ్ళ అల్పత్వం?!! నిజంగా ఈ లిటరరీ ఫీల్డులో ఇప్పుడింత జెలసీ మరెక్కడా వుండదేమో అన్పించింది. అప్పటివరకూ ఎంతో ఫ్రెండ్లీగా తిరిగిన మేం అయిదుగురం పరమ శత్రువుల్లాగా అయినట్టు నాకన్పించింది. ఇదేం పద్ధతి?

నేనయితే వాళ్ళకి ఏ మోసం, అన్యాయం చేయలేదు.




LR. SWAMI/PP

వాళ్ళ ఓర్వలేనితనాన్ని బయటపెట్టుకుని వాళ్ళే గబ్బిగా తయారయ్యారు.

నా కథల్ని చెత్త కథలనీ, నేనొక చెత్త రచయితననీ నారాయణతో వాళ్ళు అనటం నీచం, ఘోరం, నయవంచన, మిత్రద్రోహమున్నూ. పైగా నా పుస్తకం వేయొద్దనీ– తమ పుస్తకాల్ని వెయ్యమనీ వాళ్ళు నారాయణని బలవంతం చెయ్యటం నీచాతినీచం. ఈ ప్రబుద్ధులే, అప్పుడప్పుడు మిత్రులుగా నటిస్తూ నా కథల్లో ఏవో లోపాల్ని వెతికి బయట పెట్టటం నాకు తెలుసు. అయితే అదంతా నా మంచిని కోరిన సద్విమర్శ అనుకున్నాను నేను – అప్పుడు. లోలోపల నిండిన వాళ్ళ కుళ్ళుతనం అలాగ బయట పడేదని అన్పిస్తోంది ఇప్పుడు. ఏమైనా నేను పొరపడ్డాను. నా స్థాయికి తగని దుర్మార్గులతో– నయవంచకులతో స్నేహం చేసాను. నారాయణ వంటి మంచి స్నేహితుడు దొరకటంవలన ఇప్పుడు వాళ్ళ బండారం బైట పడింది.

పది రోజుల తర్వాత– నారాయణ మా ఇంటికి వచ్చాడు.

కాఫీ తాగుతూ కబుర్లు చెప్పాడు. నిజంగా నారాయణది మంచి కంపెనీ. నిన్ననే ఆ తెనాలి వాళ్ళు లెటరు వ్రాశారట. నేను ఉపన్యాసమివ్వాలిట. ఆ తర్వాత నాకు సన్మానమట! 'మీ అంగీకారం తీసుకుని ఉత్తరం రాస్తే, డేటు ఫిక్సుచేసి కరపత్రాలు అచ్చువేసి 'ఇంటి మేటు' చేస్తామన్నారు' అన్నాడు నారాయణ వుషారుగా సిగరెట్ కాలుస్తూ.

'సరే అలాగే కానీండి' అన్నాను – కృతజ్ఞుడనయి.

'నేను ఇప్పుడే వాళ్ళకి రాస్తాను. ఏ.సి రూం బుక్ చేయమంటాను. కారు పంపిస్తారు. మీరూ, అక్కయ్యగారూ అందులో వెడితే నేను ట్రైనులో వస్తానులెండి.'

'అదేంటి నారాయణా? అందరం కలిసి ఆ కారులోనే వెడదాం. సాహిత్య సేవకుడివి. నువ్వూ నా అంత వాడివే. నా కంటే గొప్పవాడివేమో అసలు.'

'అలాగే- అది మీ అభిమానం. అంతే.' అని నవ్వాడు నారాయణ.

"అన్నట్టు మీ పుస్తకానికి బొమ్మ వేయించాను. చాలా బాగా వచ్చింది

స్వీటీ మెరుపులు అని పేరు పెట్టాము. ఎలా వుంది?'' అన్నాడు.

'బాగానే వుంది.'

"—అయిదు రంగుల్లో వస్తోంది. బ్లాక్ మేకింగుకి ఇచ్చాను. పేరుకొని ప్రెస్సులో ఇచ్చాము. ఈ నెలాఖర్లోనే ప్రింటింగు అయిపోతుంది. పోతే వచ్చేనెల మార్చి కనుక గ్రాంటు వుంటుంది. వెంటనే లైబ్రరీలకి పార్సిల్సు పంపుతాము. బుక్ సెల్లర్సు కూడా అడుగుతున్నారు. ఏది ఏమైనా ఏప్రిలు ఫస్టు వీక్‌లో క్యాషు మన చేతిలో వుంటుంది. బహుశా ఉగాది నాడే మీ సన్మాన సభ. అప్పుడే నా జన్మ ధన్యమయేది. నిజంగా నేను అదృష్టవంతుడ్ని గురూగారూ.' అన్నాడు నారాయణ తన్మయుంగా.

నా గుండెల్లో ఆనందం లావాలా తన్నుకు వచ్చింది.

'ఆ ఫంక్షన్ ఏదో ఈ వూళ్లోనే పెడదాం నారాయణా! అది చూసి ఆ నయవంచకులు కళ్లు కుళ్లి ఏడ్వాలి' అన్నాను. అని 'ఏమంటారు ఆ శాస్త్రి, శర్మ, రెడ్డి, నాయుళ్లు?' అన్నా. 'ఏమనగలరు? — అలాగే, అంతా మీ ఇష్టప్రకారమే చేద్దాం. కాని ...' అంటూ దిక్కులు చూసాడు నారాయణ. 'ఏమిటి నారాయణా? ఏమిటి ఏ సందేహం?' అని అడిగాను.

'ఆ వందల డబ్బు బ్యాంకులో మా సెక్రటరీ మహా[illegible] పేర వుంది. వాడు వూళ్లో లేడు. అర్జెంటుగా ప్రెస్‌వాళ్లకీ, కాగితం వాళ్లకీ డబ్బు కట్టాలి. లేకపోతే పుస్తకం రావటం ఆలస్యమవుతుంది' అన్నాడు తల వంచుకుని బాధపడుతూ.

'పైకం ఎంత కావాలి నారాయణా?' అన్నాను.

'ఆ ఎంతా? పదిహేనువందలు కావాలి. రొటేషన్. వారం రోజుల్లో మీది మీకు ఇచ్చేస్తాను. ఇలా మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం నాకు బాధగా వుంది' అన్నాడు.

'పోన్లే. నా దగ్గర వుందిలే, పట్టుకెళ్లు. వారంలోపే అంటున్నావుగా' అని లోపలికి వెళ్లి— మా యావిడ వద్దంటున్నా వినకుండా— మా బావమరది నా దగ్గర దాచుకున్న పైకంలోంచి ఆ డబ్బు తెచ్చి ఇచ్చాను. నారాయణ కళ్లు ఉత్సాహంతో మెరిశాయి. శరీరం వుషారుగా వూగిపోగా థాంక్సు చెప్పి వెళ్లిపోయాడు అదిజరిగాక—

వారం తిరిగింది. నెలా అయింది— మూడు నెలలూ జరిగి జూన్ నెల వచ్చింది.

నారాయణ అయిపూ అజా లేడు. అతని ఇంటికెళ్ళి అడిగితే ఏవేళా దొరికేవాడుకాడు నారాయణ. ఏమయాడు?—?? అతను పని చేసే కంపెనీలో ఎంక్వయిరీ చేసాను. అతనికి గుడివాడ ట్రాన్స్‌ఫరయి వెళ్లిపోయాడని— తెలిసింది. ఇంటి ఓనరును అడిగాను. అతను సెలవుల్లోనే గుడివాడ నుంచి వచ్చి తిరిగి వెళ్తున్నాడని— ఆ నెలాఖరుకి మకాం మార్చి ఫామిలీని గూడా షిఫ్టు చేస్తాడని అన్నాడు— అతనికి ఇల్లు అద్దెకిచ్చినాయన.

నా మనస్సులోని అనుమానం క్రమక్రమంగా బలపడింది.

ఈ నారాయణ నన్ను ముంచలేదు కదా?!!

అనుకున్నంత పని చేసాడా నారాయణ!

### "ఈ జగతి"

రంగు రంగుల అంతరంగాలు
తీరాలు లేని ఈ జీవనతరంగాలు!
ఒకవైపు మన్మథుని పుష్పలావణ్య
సౌందర్యములు, మరియొకవైపు
ఆకలి చూపుల శరములు
జగతి నిండినది నీటితోనేరా
జాగ్రత్త! లేకపోతే నీ బతుకు గల్లంతురా!

—నాగార్జున

ఆ ఆదివారమే పనిగట్టుకొని నారాయణ ఇంటికి బయలు దేరాను పట్టుకోవాలని. నా అదృష్టవశాత్తూ వీధి మొదట్లోనే కనపడ్డాడు నారాయణ! కాని— నన్ను చూసి కూడా చూడనట్టు తలవంచుకొని వెళ్లిపోతున్న అతని నాటకమే నాకు ఆశ్చర్యం తెప్పించింది. దుఃఖమూ ముంచుకొచ్చింది. నా కాలు చేతులూ చల్లబడ్డాయి, మా బావమరది డబ్బు మరి!

''నారాయణా! నారాయణా' అనిపిల్చాను. నారాయణ ఆగి నా వంక చూసాడు. ఆ చూపు అదోకలాగ వుంది. నన్ను క్రింద నుంచి పైకి చూసి—

'ఎవరండీ మీరు? మీకు ఎవరు కావాలి? ఈ వూరికి కొత్తా? నేను నారాయణను గాదు. నా పేరు వెంకట నారాయణ' అన్నాడు— స్టయిల్‌గా, మిశ్చీవస్‌గా.

నాలో కోపం పొంగి వచ్చింది. నా నరాలు బిగిసాయి. కళ్ళు ఎర్రగా అయ్యాయి.

'సర్లే. నేను నీకు తెలికపోయినా ఫర్వా లేదు. కాని నా దగ్గర తీసుకున్న పైకమున్నా తిరిగి 'యివ్వెయ్య నారాయణా! అది నాది గదు, మా బావమరదిది' అన్నాను దిగులుగా.

'మీరెవరో ఏమో పొరపాటు పడుతున్నారా? నడిరోడ్డుమీద ఇలా జోక్సు వెయ్యటం నాకు బాగాలేదు. బాబ్బాబు నాకు పనుంది. వస్తా' అని గబగబా ముందుకి సాగాడు నారాయణ.

నా కాళ్లు భూమిలోకి దిగిపోతున్నట్టు అనిపించింది. నా కళ్లలో నీళ్లు తిరిగాయి. నిరాశగా చూసాను. నా ఎదురుగా రెడ్డి! జాలిగా నన్ను చూస్తున్నాడు.

'చూడు. రెడ్డి. వీడు— వీడు...' నా గొంతురుద్ధమయింది.

'విన్నాను. నా కంతా తెలుసు. నాటకాడక. నా వెంట రా' అన్నాడు. నేను రెడ్డిని అనుసరించాను.

నారాయణ చకచక వెళ్తున్నాడు. అతని వెనకనే మేము. సరిగ్గా నారాయణ ఇంటి వద్దనే శర్మ, శాస్త్రి, నాయుడు కాపు వేసి వున్నారు. వాళ్లను చూసి గతుక్కుమన్నాడు నారాయణ. వెంటనే వెను దిరిగి చూసాడు. ఈ వయిపున నేనూ, రెడ్డి. కుందేలులాగా చెవులు ఆడించి ప్రక్క సందులోకి తుర్రుమని దూరి అదృశ్యమయాడు నారాయణ— క్షణాల్లోనే.

తెల పోయి మిత్రులం అయిదుగురం నిలబడిపోయాం! కిక్కురు లేదు. మాటలు మాత్రం సీరియస్‌గా సాగాయి. సారాంశం ఏమిటంటే— మా అయిదుగుర్ని బుట్టలో వడేసి— మోసం చేసాడు నారాయణ— ఒకే రకంగా! అలా చేసి తన పబ్బం గడుపుకున్నాడు తప్ప అతన్ని గాదు. చూడే!

గడ్డితో వేసిన మంటలు చప్పున వెలిగి చప్పున ఆరిపోతాయి. గడ్డిపరకల్లాంటి మా బలహీనతలతో మంటలు వేసి చలి కాచుకున్నాడు నారాయణ. ఇన్నాళ్లుగా నే పెంచుకుంటున్న స్నేహాన్నిమరచి— అసూయ ద్వేషాలకి చోటిచ్చినందుకు మా అయిదుగురికి తగిన ప్రాయశ్చిత్తం అయింది —అనుకుని నారాయణకి నమస్కారం చేసి ముందుకి సాగాం సీరియస్‌గా.